క్లుప్తంగా

రేపు పశువుల సంతకు సెలవు

మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు, సభకు వస్తున్న మంత్రి కేటీఆర్ పర్యటన దృష్ట్యా ఈనెల 10న అవంతీపురం వ్యవసాయ మార్కెట్‌యార్డు వద్దగల పశువుల సంతకు సెలవు ప్రకటించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరం బుచ్చయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి కేటీఆర్ పర్యటన సెలవు ప్రకటించినందున సందర్భంగా రైతులు సహకరించాలని ఆయన కోరారు.

ఆర్థికసాయం అందజేత

చింతపల్లి : మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన కానుగుల ఏడుకొండలు పది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. అతడి కుటుంబానికి ఆదివారం పదో తరగతి మిత్రులు రూ.25వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మిత్రులు పాల్గొన్నారు.

సీఎస్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

దేవరకొండ : సీఎస్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని దేవరకొండ తహసీల్దార్ సంతోష్ కిరణ్ అన్నారు. ఆదివారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో ఆ ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులకు అవార్డులను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ, ఎంఈఓ మాత్రు నాయక్, ఫౌండేషన్ చైర్మన్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 15, 16, 17వ తేదీల్లో మహబూబ్‌నగర్‌లో నిర్వహించే డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్)–తెలంగాణ 5వ రాష్ట్ర వైజ్ఞానిక మహాసభల పోస్టర్‌ను ఆదివారం శాంతినగర్‌లో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సుబ్బారావు, డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ రోజు రోజుకు సంక్షోభంలోకి నెట్టివేయబడుతున్న ప్రభుత్వం విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, లక్ష్మయ్య, మోహన్‌రావు, బిక్షమయ్య, గోపి ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చందంపేట : మండలంలోని బొల్లారం గ్రామంలో ఎంపీ నిధులు రూ.5లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం చింత్రియాల పీఏసీఎస్ జాలె నర్సింహారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూన్సావత్ పార్వతిచందునాయక్, జెడ్పీటీసీ నేనావత్ బుజ్జిలచ్చిరాం, సర్పంచ్ కేతావత్ పార్వతిమకటలాల్, రంగయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

పెద్దవూర : ఆశా వర్కర్లకు కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు 14 రోజులుగా చేపడుతున్న నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఆశా వర్కర్లకు పీఎఫ్, ఈఎస్‌ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, ఆశావర్కర్లు వెంకటమ్మ, శోభ, సత్తెమ్మ, కళమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారుడికి సన్మానం

మిర్యాలగూడ టౌన్ : ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలో జిల్లా జట్టు నుంచి ప్రతిభను కనబరిచిన పట్టణ వాసి దీపక్‌నాయుడిని ఆదివారం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ ప్రశాంత్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా సన్మానించారు. అనంతరం అసోసియేషన్ తరుపున రూ.10 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎస్ఐ బొలిశెట్టి సుధీర్‌కుమార్, అసోసియేషన్ అధ్యక్షులు నవీన్, సాయిబాబా, నాగేందర్‌రెడ్డి, అజిముద్దీన్, కోచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

హోంగార్డు వెంకటేశ్వర్లుకు నివాళి

మిర్యాలగూడ అర్బన్ : అనారోగ్యంతో మిర్యాలగూడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మరణించిన మండలంలోని తుంగపాడు గ్రామానికి చెందిన హోంగార్డు వెంకటేశ్వర్లు మృతదేహాన్ని ఆదివారం నల్లగొండ ఆర్ఐ వాసికర్ల నరేష్ సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియచేశారు. అంత్యక్రియల కోసం రూ.20 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ హోంగార్డు ఇన్‌చార్జ్ హెడ్ కానిస్టేబుల్ రాంబాబు, కోడిరెక్క కిరణ్, నరసింహా, గోపి, కొండల్ పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ కేసీఆర్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

డిండి : రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేయడం ఒక్క సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందారన్నారు. గత పాలకులు ప్రజలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే చూశారని, బీఆర్ఎస్ పాలనలో సంక్షేమం, అభివృద్ధి అంటే ఏమిటో చూశారన్నారు. రైతుకు వ్యవసాయం చేయడానికి 24గంటల ఉచిత కరెంట్ అందించిన ఘనత ఒక్క సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి రావడంతోపాటు దేవరకొండ ఖిల్లాపై కూడా దాదాపు 70వేల మేజార్టీతో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం దాసరినెమలిపూర్, కందుకూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల దాదాపు 80మంది కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అదేవిధంగా బొగ్గుల దొన గ్రామానికి చెందిన. ఇరిగదిండ్ల ఆంజనేయులుకు చికిత్స నిమిత్తం మంజూరైన రూ.2 లక్షలు 50 వేలు ఎల్ఓసీని ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీతా జనార్దన్‌రావు, ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఆర్‌వీఆర్,పీఏసీఎస్ చైర్మన్లు శ్రీనివాసరావు, నాగార్జున్‌రెడ్డి, మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ రవీందర్‌రావు, ఎంపీటీసీలు ఉప్పుగంటి శ్రీదేవి ప్రశాంత్‌రావు, బూషిపాక వెంకటయ్య, శేఖర్‌రెడ్డి, నాయకులు బొజ్జ రాజేందర్‌రెడ్డి, గొడుగు వెంకటయ్య, భగవంతరావు, చంద్రయ్య గౌడ్ పాల్గొన్నారు.



పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్



బ్రాహ్మణపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

ప్రగతి నివేదన సభాస్థలి పరిశీలన

మిర్యాలగూడ : ఈనెల 10న పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపు గ్రౌండ్‌లో నిర్వహించనున్న ప్రగతి నివేదన సభాస్థలిని ఎమ్మెల్యే భాస్కర్ ఆదివారం మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సభకు ఐటీ శాఖ మంత్రి హాజరవుతున్నందునా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సూచించారు.

ముస్లిం శ్మశానవాటికలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పట్టణంలోని నల్లగొండ రోడ్డు వెంట ఉన్న ముస్లిం శ్మశానవాటికలో రూ.20లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ముస్లీం మత పెద్దలు ఉన్నారు.

రేపాల మధుసూదన్‌కు సన్మానం

అలాగే రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన రేపాల మధుసూదన్‌ను శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గార్లపాటి ధనమల్లయ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భోగవెల్లి వెంకటరమణచౌదరి, మజ్జిగపు సుధాకర్‌రెడిడ, గార్లపాటి మధుసూదన్ పాల్గొన్నారు.



సభాస్థలిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

పోరాటాలతోనే మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు



మాట్లాడుతున్న బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్



మిర్యాలగూడ టౌన్: మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న జిల్లా సాధన సమితి నాయకులు

మిర్యాలగూడ టౌన్ : సమరశీల పోరాటాలతోనే జిల్లా ఏర్పాటు సాధ్యమవుతుందని టీటీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్‌నాయక్, జన మైత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ అహ్మద్ మునీర్ షరీఫ్ అన్నారు. ఆదివారం స్థానిక ఎన్‌టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో క్లాత్ మార్చెంట్ అసోసియేషన్ నుంచి నీలా మోహన్‌రావు, ప్రసాదరావు, రాపోలు శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు చిదేళ్ల మాణిక్యం, కిషన్, ప్రసాద్, ముక్క ప్రదీప్, హరిప్రసాద్, పాండు రంగయ్య, రామ నర్సయ్య, రంగా వెంకటేశ్వర్లు, బీజేపీ నుంచి పులి విద్యాసాగర్, విజయ్‌నాయక్, నాగిరెడ్డి, సుబ్రమాణ్యం, నాగరాజు, సీతారాంరెడ్డి, నరేష్, రమేష్‌లు కూర్చున్నారు. అదే విధంగా దీక్షలకు రెడ్‌మెడ్ అసోసియేషన్ సంఘీభావం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, మధు, గణేష్, రాము, రాఖీ, సతీష్, శ్రీను, మధన్, భానుమూర్తి, ప్రసాద్, గోపి, డాక్టర్ రాజు, మాలోతు దశరధ నాయక్, పోగుల సందీప్, జయరాజ్, తాజ్ బాబా, అమీర్ అలీ, జానిపాష, రవికుమార్, హజహర్, శ్రీను, అలేముద్దీన్, శ్రీనివాస్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చొని నిరసన

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక బోటింగ్ పార్క్ వద్ద మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈనెల 10న ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యకమంలో నాయకులు అశోక్‌కుమార్, మురళి, కృష్ణబాబు, వంశీ, అశోక్, నానీ, రవితేజ, గౌతమ్, మహేష్, మధు, నిఖిల్, లోకేష్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జైవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

హాలియా : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి 41వ జన్మదిన వేడుకలు ఆదివారం హాలియా పట్టణంలో అట్టహాసంగా నిర్వహించారు. సీతారామచంద్రస్వామి ఆలయం, హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మిర్యాలగూడ రోడ్డులోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌నుంచి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం (పాత ఐటీఐ) వరకు ఊరేగింపుగా మహిళల కోలాటం, ఒంటెల ప్రదర్శన, డప్పుచప్పులు, బాణా సంచా కాల్చుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, ఇందిరాగాంధీ విగ్రహాలకు కుందూరు జైవీర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధాన సెంటర్‌లో అభిమానులు కుందూరు జైవీర్‌రెడ్డికి గజమాల వేసి ఖడ్గం అందజేశారు. ఈ ర్యాలీ కాంగ్రెస్ క్యాంపు కార్యాలయం వరకు కొనసాగింది. జైవీర్‌రెడ్డితో సెల్ఫీ దిగేందుకు యువకులు పోటీ పడ్డారు. అనంతరం క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేదికపై అభిమానులు, కార్యకర్తల సమక్షంలో కుందూరు జైవీర్ రెడ్డి తన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. భారీ కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ శంకర్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే బాలునాయక్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య హాజరై జైవీర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్, నిడమనూరు, త్రిపురారం మండలాల జెడ్పీటీసీలు రామేశ్వరీమట్టారెడ్డి, భారతీబాస్కర్‌నాయక్, అనుముల వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు బుచ్చిరెడ్డి, అంకతి సత్యం, కృష్ణనాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మజహర్, నెర్మటి వెంకట్‌రెడ్డి, రాజేందర్ రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, పాంపాటి శ్రీనివాస్, కాంగ్రెస్ యువజన నాయకులు తదితరులు ఉన్నారు.



ర్యాలీలో అభివాదం తెలుపుతున్న కుందూరు జైవీర్‌రెడ్డి



జానారెడ్డికి కేక్ తినిపిస్తున్న జైవీర్‌రెడ్డి

మిర్యాలగూడలో శౌర్య జాగరణ యాత్ర



శౌర్య జాగరణ యాత్ర నిర్వహిస్తున్న విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు

మిర్యాలగూడ టౌన్ : హిందూవుల సమైక్యతను చాటి చెప్పేందుకు ఆదివారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పట్టణంలో శౌర్య జాగరణ యాత్ర నిర్వహించారు. యాత్ర అనంతరం భజరంగ్‌దళ్ తెలంగాణ ప్రాంత కో కన్వీనర్ కన్నెబోయిన వెంకటేజ విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లాల సహ ప్రముఖ్ గంజి సుధాకర్‌లు మాట్లాడారు. అయోధ్యలో ఈనెల 22దిన శ్రీరాములవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా శౌర్య జాగరణ యాత్ర నిర్వహించడంతో పాటు విశ్వహిందూ పరిషత్ 60ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేపాల పురుషోత్తంరెడ్డి, వద్ది మల్లేష్, నవీన్, జగన్‌మోహన్‌రావులతో పాటు పలువురు నాయకులు తదితరులున్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

మిర్యాలగూడ : మిషన్ భగీరథ పథకంలో కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డీసీసీబీ మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన పట్టణంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా మొదలుపెట్టిన మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లు ఎంతో కష్టపడి పనులు పూర్తి చేసినప్పటికీ ఇప్పటివరకు బిల్లులు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఒక్క నల్లగొండ జిల్లాలోనే సుమారు రూ.250కోట్ల మేరా పెండింగ్ బిల్లులు ఉన్నాయన్నారు. రెండేళ్లుగా కాంట్రాక్టర్లు తెచ్చిన డబ్బులకు వడ్డీలకు కట్టలేక ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో దాదాపు రూ.500కోట్ల మేరా మిషన్ భగీరథకు నిధులు కేటాయించగా కేవలం రూ.200కోట్లు మాత్రమే ఇప్పటివరకు వచ్చాయన్నారు. ఇందులో రావాల్సిన రూ.300కోట్లకు రూ.20కోట్లకు ఇప్పటికే టోకెన్ నంబర్లు సైతం వచ్చినప్పటికీ రెండేళ్ల నుంచి ఎదుటరుచూపులు తప్ప డబ్బులు మాత్రం రాలేదన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ ఇజ్రాయిల్, చలపతిరావు, మేకల సైదిరెడ్డి, బారెడ్డి విఠల్‌రెడ్డి, సారెడ్డి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

పోరాటాలతోనే హక్కుల సాధన



మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడితేనే హక్కులు సాధించుకోవచ్చని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసినంగన్‌వాడి సమావేశంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయడంతోనే సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సమ్మె కాలంలో అధికారులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా మొక్కవోని ధైర్యంతో పోరాటాలు నిర్వహించారన్నారు. మిగిలిన డిమాండ్ల కోసం రాబోయే రోజుల్లో మరిని ఉద్యమాలు నిర్వహించవలసిన అవసరముందన్నారు. కార్మికులకు ఏఐటీయూసీ అండగా ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ డివిజన్ కార్యాదర్శి ఎండీ.సయ్యద్, యాదగిరి. లింగానాయక్, వెంకన్న, అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్స్ అసోషియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుజిత, బైరెడ్డి రాణి, లక్ష్మి, కవిత, భవాని, సునీత తదితరులున్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

చందంపేట : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే విజయం సాధిస్తుందని మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. మండలంలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన సుమారు వంద మంది వివిధ పార్టీల నుంచి చిత్రియాల పీఏఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి బాలునాయక్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లా డారు. దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్లను పేదలకు ఇస్తామని చెప్పి ఇంత వరకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల కోడ్ వస్తున్న సమయంలో ఎమ్మెల్యేలు హడావుడిగా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ , నిరుపేదలు ఇళ్లు కట్టుకోవడానికి రూ.6లక్షలను, వంట గ్యాస్ రూ.500లకే అందించడం జరుగుతుందని, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తుందని, ప్రతి మహిళకు ప్రతి నెలా రూ.2500 అందివ్వడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జర్పుల బద్యానాయక్, లోకసాని కృష్ణయ్య, సర్పంచులు లోక్యనాయక్, ముచ్చర్ల యాదగిరి, ఎంపీటీసీ మల్లయ్య, కోఆప్షన్ మెంబర్ సాధిక్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న బాలునాయక్

ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి



గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

త్రిపురారం : ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని బాబుసాయి పేట సర్పంచ్ కలగాని శ్రవన్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని బాబుసాయి పేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అపోలో రీచ్ వైద్యులు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, థైరాయిడ్ ఇతర వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. ఇంటితో పాటుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఉచిత వైద్యశిబిరం నిర్వహించిన డాక్టర్లకు సర్పంచ్ కలగాని శ్రవన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, ఉప సర్పంచ్ గంగుల రేణుఖ శ్రీనివాస్, నగిరి శ్రీనివాస్, గోపగాని వెంకయ్య, చిన్న మట్టయ్య, చిన్న సాయిలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికోద్యమ నేతలను స్మరించుకుందాం



మాట్లాడుతున్న రామయ్య

మిర్యాలగూడ టౌన్ : పోస్టల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహించిన కార్మికోద్యమ నేతలను స్మరించుకుంటూ ముందుకు వెళ్లాలని రిటైర్డ్ సబ్ పోస్టు మాస్టర్ బి. రామయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులోని పోస్టాఫీసులో నిర్వహించిన కార్మిక ఉద్యోగ నేతలు జీవి రావు సంతాపం, కామేశ్వర్‌రావు మూడో వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు. జీవిరావు 1957మహబూబ్‌నగర్ పోస్టల్ డివిజన్‌లో క్లర్క్‌గా పని చేసి సూర్యాపేట హెడ్ పోస్టుమాస్టర్‌గా 1993లో రిటైర్డ్ అయి గత నెల 29న అకాల మృతి చెందడం కార్మిక ఉద్యోమానికి తీరనిలోటన్నారు. అదే విధంగా 1981లో పోస్టల్ శాఖలో అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన పీవీ కామేశ్వర్‌రావు కుటుంబ బాధ్యతలను నేరవేరుస్తునే 2020లో అకాల మృతి చెందారన్నారు. పోస్టల్ ఉద్యోగ నేతల మృతి ఉద్యమానికి తీరని లోటన్నారు. సుదీర్ఘకాలం పని చేసి సంఘానికి ఎంతోసేవలను అందించిన జీవీ రావు, కామేశ్వర్‌రావులు ఉద్యోగుల మనుస్సుల్లో చిరస్థాయిలో నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సుధాకర్, రవి, కరుణాకర్, మట్టారెడ్డి, శర్మ, ఎల్లయ్య, ప్రతాప్‌సింగ్, ఉపేందర్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతులకు బాసటగా సీఎం కేసీఆర్



తుంగపహాడ్ మేజర్‌కు సాగు నీటిని విడుదల చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి

త్రిపురారం : బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సీఎం కేసీఆర్ రైతులకు బాసటగా నిలుస్తున్నాడని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కంపాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలో పెద్ద దేవులపల్లి రిజర్వాయర్ వద్ద ఏడమ కాల్వ నుంచి తుంగపహాడ్ మేజర్‌కు మండల ఎన్నెస్పీ అధికారులతో కలిసి సాగు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ.. రైతులు నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏడమ కాల్వకు ప్రభుత్వం నీటిని విడుదల చేయడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నెస్పీ డీఈ కేశవ్, ఏఈ నరేష్, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు అనుముల శ్రీనివాస్ రెడ్డి ఎన్నెస్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు అంజయ్యనాయక్

చింతపల్లి : రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు 19 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్మికుల దీక్షలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. సమాన పనికి సమాన వేతనం రూ.18వేలు అందించడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గోరేటి వెంకటయ్య, చల్లం పాండురంగారావు, శ్రీకాంత్, రఫీ, వెంకటమ్మ, సైదమ్మ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా సక్రమంగా చేయాలి

నిడమనూరు : వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సక్రమంగా చేయాలని మండలంలోని వేంపాడ్ రైతులు ఆదివారం నిడమనూరు విద్యుత్‌సబ్ స్టేషన్‌కు తాళం వేసి నిరసన తెలిపారు. వరి పంట చేతికొచ్చే స్థితిలో ఉందని, ఇలాంటి సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా చేయకపోవడంతో పంటలు దెబ్బతినే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు అర్వ పుల్లయ్య, రాగం శంకర్, బుర్రి పరమేష్, అర్వ అంజయ్య, కూరాకుల వెంకన్న, పొలగాని సాయిలు, పోతుగంటి కొండల్, రాంబాబు, రవి, నాగరాజు, సతీష్ పాల్గొన్నారు.



సబ్‌స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రీడా కిట్లు

మిర్యాలగూడ టౌన్ : క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహించేందుకే ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి కిట్ల పంపిణీ చేస్తుందని మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ అన్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణానికి చెందిన ఏడు తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు చెందిన యువతకు కేసీఆర్ కిట్లు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం అందించే క్రీడా కిట్లను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్, మెప్మా టీఎంసీ పాతేపాక బక్కయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, నాయకులు అమృతం సత్యం, మెరుగు సంజయ్, అశోక్‌లతో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.



క్రీడా కిట్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్